# ఉప్పు సముద్రంపాలు

## చెళ్లూరి సీతారాజేశ్వరరావు

సాయంత్రం కాలేజీనుంచి రాగానే అలసటగా డ్రాయింగ్ రూంలో కూర్చుండిపోయింది సుజాత. రోజూలా రిక్షాలో రాలేదు. చుట్టూ తిరిగి రెండు సిటీబస్సులు మారి వచ్చింది. సిటీబస్సు ప్రయాణీకులకి డబ్బుకంటే కొన్ని యుద్ధవిద్యలు కూడ వచ్చి వుండాలి. లేకపోతే లాభం లేదు.

"ఎప్పుడొచ్చావే! అలా రాయిలా కూర్చుండిపోయావేం. లోపల కిందపోడుం విసురుతున్నాను. అలికిడయితే కుక్కేమోనని వచ్చాను"

"నయం! పీక్కరో విసిరావు కాదు బామ్మా"

బామ్మ లోపలికి పోయి మంచినీళ్ళు, టీ తెచ్చి ఇచ్చింది.

చల్లని, వేడి ద్రవపదార్థాలు సుజాత నీర్సాన్ని కాస్త తగ్గించాయి. సరిగ్గా బామ్మ అప్పుడే పురాణం విప్పుతుంది.

"ఎందుకొచ్చిన ఉద్యోగాలే తల్లీ నిన్నో అయ్య చేతిలో పెట్టి నేను కాశీయో, రామేశ్వరమో పోతాను. ఈ ఘటానికి ఆ అదృష్టం లేదేమో, నీకు కళ్యాణతార రావడం లేదు"

బామ్మ పేరు ఆవిడ భర్తతోనే పోయింది అప్పట్నుంచి ఆ మనవరాలికి, ఇంకా చాలా మందికి బామ్మయిపోయింది.

కీ.శే. అయిన కొడుకు, కోడలు తమబాధ్యత బామ్మకి అప్పగించి పోయారు. మూడో ఏట నుంచి ముద్దుగా పెంచింది.

23ఏళ్ళ సుజాత లెక్చరర్. నిజానికి ఉద్యోగం చెయ్యవల్సిన అవసరం లేదు. పల్లెలో పదెకరాల పొలం, పట్నంలో వుంటున్న డాబా వున్నాయి.

సరదాగా ఉద్యోగంలో చేరింది. బామ్మకేకాదు పెళ్ళి తొందర. అజ్ఞాతంగా సుజాతకీ ఉంది. మరి ఆ వయసు అలాంటిది.

ఇన్నేళ్ళలో ఇద్దరు ముగ్గురు దగ్గరగావచ్చారు. నీతోనే జీవితమన్నారు. నీ హృదయంలో కాస్త చోటీయమన్నారు. మమతలు పండించుకుందామన్నారు. ఇంకా చాలా అన్నారు.

అవన్నీ దొంగ మాటలు అనిపించాయి. తన ఆస్తికోసం ఆ చిలుక పలుకులు పలుకుతున్నారని దూరంగా గెంటివేసింది.

ప్రేమ దోమ ఏమీ కనిపించింది?

సుజాతకి కొన్ని ఆదర్శాలు వున్నాయి. పెళ్ళి గురించి కొన్ని అభిప్రాయాలున్నాయి. పెళ్ళి వ్యాపారం కాదు. కట్నం ఇచ్చే సోమతు ఉన్నా ఓ మగాడ్ని కొనుక్కోడానికి ఆదర్శం ఒప్పుకోదు.

"మనమేం కొత్తగా ఇవ్వడం లేదు. తరతరాలుగా వస్తోందే ఆచారం! అయినా మనం ఇవ్వలేని వారమా? ఏమి యివ్వమంటే ఎవరో సారె పిల్లా!" అంటుంది బామ్మ!

"నన్ను నన్నుగా ఇష్టపడాలి. రూపాయల మూటకాదు"

ఇద్దరికీ ఇలాగే ఎన్నోసార్లు ఘర్షణలు జరిగాయి. సుజాతది మూర్ఖత్వమనిపించింది.

"ఇలాగే బెట్టుపోతే నీకీ జన్మలో పెళ్ళికాదే"

"ఫర్వాలేదు. పెళ్ళాడి మీరంతా ఏం సుఖపడ్డారు"

సుజాత అప్సరస కాదు. లావణ్యమూ లేదు. సన్నగా చామనఛాయగా ఉంటుంది. యవ్వనం నసకబారిన అద్దంలోని ప్రతిబింబంలా అస్పష్టంగా ఉంటుంది. అందుకే ఖరీదైన చీరలు, కాస్మెటిక్స్ వాడుతుంది. ఆ కృత్రిమ అందాన్ని అద్దంలో తనివితీరా చూసుకుంటుంది.

ఆమె కళ్ళే మోసం చేస్తాయి.

తనకేం! అనుకుంటుంది.

రాత్రి కోడిగుడ్లు, సాంబారు, మీగడ పెరుగుతో బామ్మ పెట్టిన భోజనం తిని, కాస్సేపు బామ్మతో కబుర్లాడి తన గదిలోకి వచ్చింది.

రేపటి లెసన్స్ ప్రిపేర్ అవుదామనుకుంది. పుస్తకం తీసి మంచం ఎక్కినా దృష్టి నిలవలేదు.

బీరువాకున్న అద్దంలో-తన ప్రతిబింబం కనిపిస్తోంది. ముస్తాబు. జడలోని మల్లెలు తను అందగత్తెనన్న ధీమా కల్గించాయి.

తనలోనూ అందాలున్నాయి అనాకారేంకాదు. మరీ అందం అడవి కాచిన వెన్నెలవుతోంది.

సుజాత విశాలమైన బెడ్‌మీద అటూ ఇటూ దొర్లుతోంది. పుస్తకాలు చదవాలనిపించలేదు. రేడియో వినాలనిలేదు. మనసంతా అశాంతిగా వుంది.

జీవితం యాంత్రికంగా వుంది. ఉదయాన లేచి హడావిడిగా కాలేజీకి పరుగెత్తి, రాగానే బామ్మ అక్షింతలు తిని సినిమాయో, టీవీయో కాస్త రిక్రియేషన్, లేకపోతే ఉమతో కబుర్లు. ఏ రోజయినా ఈ స్కేలు ప్రకారం తిరుగుతోంది. బోర్‌గా వుంది.

మార్పు కావాలి.

ఈ బెడ్‌రూం మీద మరొకరికి చోటీయాలి. 'భర్త' నే ముద్ర వేయించుకున్న వాడికి. ఎవరా వ్యక్తి?

ఎవర్ని తాను రేపు ఏమండీ అనాలి? 'మా వారు' అని ఎవర్ని పరిచయం చెయ్యాలి? మీ 'డాడీ' అని ఎవర్ని రేపు పిల్లలకి చెప్పాలి? ఎవరా వ్యక్తి? తెరచాటు వ్యక్తి?

బామ్మ మేలుకొలుపులతో నిద్ర లేచింది. ఉదయం బెడ్‌కాఫీ త్రాగి, బెడ్‌మీదే డైలీ తిరగేస్తోంది. మాట్రిమోనియల్ కాలం చూసింది. తనకి నచ్చిన పెర్సొనాలిటీ... ఎవడూ అందులో లేడు.

తను ప్రకటిస్తే?

ఫైన్

ఈలవేసుకుంటూ దిగింది.

మనవరాలి ఉత్సాహం చూసి "శాస్త్రులు గారికి కబురుచేయనా ఏమిటే? ఆయన ఎరికలో

**ఆ రోజు....కాలేజీకి సమ్మె జరుగుతోంది. సెలవులిచ్చేశారు. పోనవసరంలేదు. రవీంద్ర బొంబాయివెళ్ళి నాల్గు రోజులైంది. పదకొండు గంటలకి మరోసారి కాఫీ త్రాగి వంట తర్వాత చెయ్యవచ్చని స్టోర్ రూం సర్దుతోంది.**

మంచి సంబంధాలుంటాయా ?" అనడిగింది బామ్మ కూరలు తరుగుతూ

"ఆ శ్రమ నువ్వేం పడద్దు ఏర్పాట్లు చేస్తున్నాను"

"ఎవర్నయినా సినిమాల్లోలా ప్రేమించేశావా ఏమిటి ?"

"ప్రేమాలేదు దోమాలేదు పేపర్లో ప్రకటిస్తున్నా పెళ్ళికొడుకు వెంటనే కావాలని"

"అవ్వ ఎంత అప్రతిష్టే మన ఇంటావంటా ఉందా ? పెళ్ళయ్యాక ఎన్ని చూసుకోవాలి ! ఈ ఆకతాయి తనాలేమిటి ?"

బామ్మ నాన్‌స్టాప్ ఎక్స్‌ప్రెస్ అని తెల్సు బ్రిష్ తీసుకుని బాత్‌రూంలోకి వెళ్ళిపోయింది.

"వెర్రిముండని వాగడమేగాని నా మాట ఎవరికి కావాలి ? కాలం మారిపోయింది" బామ్మ సణుక్కుంది.

తన కాలం చెల్లిపోయిందని ఆవిడకి తెల్సు అందుకే తామరాకుమీద నీటిబొట్టులా ఉంటుంది 'నా అనుభవం ప్రకారం నువ్వు పోవాలి' అని ఘర్షణ పడదు ఎవరికీ జీవితం వారిది ఎవరూ అడ్డు పడకూడదు-ఇదీ బామ్మగారి సిద్ధాంతం. బాదస్తంగా నాలుగు వాగినా మనవరాలేం చేసినా కాదనదు !

"తాతగారిలాగే తెలివైనదని" బయట వాళ్ల దగ్గర పొగుడుతూంటుంది.

సుజాత ఆ రోజే డైలీకి మాట్రిమోనియల్ సమాచారం పంపి, అడ్వర్‌టైజ్‌మెంటు బిల్లు పే చేసింది ఆదివారం సంచికలో ఆ మేటరు వచ్చింది.

పదిరోజుల తర్వాత డైలీ ఆఫీసు నుంచి పార్సెల్ వచ్చింది. 'బాక్స్‌నంబర్‌కి వచ్చిన కవర్లు అంటూ

అర్థరాత్రిదాకా ఆ ఇరవయి కవర్లు పరిశీలించింది. పద్దెనిమిది కవర్లు చెత్తబుట్టకి పోయాయి

ఇక మిగిలినవి రెండు. అందులో ఒకటి చెత్తకి వేద్దామని ఆలోచించింది. ఏది వెయ్యాలో తెలియలేదు. రెండూ సమానంగా ఉన్నాయి ఒకరు రవీంద్ర మరొకరు శేఖర్. ఫోటోలు బాగానే ఉన్నాయి.

వ్యక్తిగతంగా పరిశీలించడం మంచిది. లెటర్ పాడ్‌మీద యిద్దరికీ వీలు చూసుకుని రమ్మని ఉత్తరాలు రాసింది

పన్నెండున్నరయింది.

కార్యక్రమం కొంతదాకా పూర్తయ్యింది. అసలయినది మిగిలివుంది అదే సెలక్షన్ !

ఆమెకి తనమీద నమ్మకం ఎక్కువ. ఏ పనయినా సొంత బుద్ధితో చెయ్యాలి అప్పుడే తృప్తిగా ఉంటుంది.



మర్నాడుదయమే కాలేజీకి పోతూ మెయిన్ పోస్టాఫీసులో ఉత్తరాలు పోస్టు చేసింది ఉమకీ సంగతి చెప్పింది.

* * *

హైద్రాబాదు నుంచి శేఖర్ ముందుగా వుత్తరం రాశాడు ఆదివారం విజయవాడ చేరుకుంటాను. శనివారం రాత్రి డీలక్స్‌లో బయలుదేరతానని

"బస్‌డిపోకి వెళ్లు" అన్నది ఉమ

"ఎవరో ఏం తెలుసుంది"

"ఫోటో చూశావుకదా?"

"ఎదురెళ్ళడం బాగోదు"

ఉమ నవ్వేసింది "అమ్మాయిగార్ని మేకప్‌లోనే చూడాలా?"

ఉమ ఆమె ఏకైక స్నేహితురాలు గ్రాడ్యుయేషన్‌దాకా కలిసే చదువుకున్నారు. ఆర్థిక యిబ్బందులవల్ల పైకిచదవలేదు ఉద్యోగాలవేటలో పడింది మంచి ఉద్యోగమూ దొరకలేదు ఏదో కంపెనీకి అడ్వర్‌టైజ్‌మెంట్ మానేజర్‌గా పని చేస్తోంది! అభిప్రాయాలు ఆశలు అలవాట్లలో యిద్దరికీచాల బేధమున్నా, స్నేహం కల్సింది పెరిగింది అదే విచిత్రం

ఆదివారం ప్రతివారంలా పదిగంటలకికాకుండా బామ్మతో అయిదింటికే లేచి షాంపూతో స్నానం చేసి, లైట్‌కలర్ శారీవేసుకుంది బామ్మ పెసరట్లు వేస్తూనే "పట్టుచీర కట్టుకుని ఒడ్డాణం పెట్టుకోవే" అంటూ గోల చేసింది

"అలాంటి చాదస్తాలకి పోకుబామ్మా"

గేటుదగ్గర ఆటోఆగింది. సుజాత గేటుదాకా వెళ్ళింది. ఒలావుపాటి యువకుడు పైజామాతో దిగాడు. "నాపేరు శేఖర్ ప్రేం హైదాబాదు మీరేనా సుజాతగారు"

"వెల్ కమాన్ ప్లీజు!"

బామ్మ కాఫీలు తెచ్చింది డ్రాయింగ్‌రూంలోకి "బస్‌డిపోకి వద్దామనుకున్నా, లేవడం లేటయింది అబద్ధమాడేసూ

"ఎందుకు శ్రమ?"

బామ్మ అక్కడే నిలబడి "అమ్మా నాన్నా కూడ రావల్సింది నాయనా! ఎంతయినా మనకి ఆచారాలు వుంటాయికదా బాబూ" అడిగింది.

"మానాన్నగారు క్యాంపుకెళ్ళారు అంచేత రాలేకపోయారు"

బామ్మ చాదస్తంగా వాగేయడం సుజాతకి నచ్చలేదు "బామ్మా! పొయ్యీమీద ఏదో మాడిపోతోంది" అని లోపలకి తరిమేసింది

అతను పేపరు చూస్తున్నాడు కొత్తతనం. మాట్లాడుకోడానికి యిబ్బందిగానే వుంది.

"మీరు స్నానంచేసి విశ్రాంతి తీసుకోండి తరువాత మాట్లాడుకుందాం"

సుజాత గెస్టురూం చూపింది.

"ఉమని రమ్మనలేకపోయావుటే" అంది బామ్మ.

"అదిగో మాటలోనే వచ్చింది" లోపలకి వస్తున్న ఉమనిచూస్తూ.


శేఖర్ స్నానమయ్యాక డ్రాయింగ్‌రూంలోకి వచ్చాడు. సుజాత మరో కుర్చీలో కూర్చుంది ఉమ టిఫిన్ తెచ్చింది.

మౌనం.

తనేదయినా అడగవచ్చుకదా? మాట్లాడడు ఆడవారంటే బెరుకా? అనుకుంది సుజాత

ప్రేమకోసం

—మల్లిక్






## దొంగ

"మీ పక్కింటాయన ఏం చేస్తుంటారు?" అడిగింది కమల.

"పనిదొంగ" అంది విమల.

"అదెలా?" అడిగింది కమల.

"ఆఫీసులో నిద్ర పోతుంటారు" అంది విమల

-కె. వీరాస్వామి (కదిరి)

(పోటీ (దొంగ)లో సాధారణ ప్రచురణకు స్వీకరించిన జోకు)

"పెళ్లి మీయిష్టమేనా? మీ పెద్దలు కూడ ఓ.కె చేయాలా?" సుజాత అడిగింది

"నా యిష్టాన్ని కాదనరు. నన్ను నొప్పించేవారుకాదు"

"నన్ను వారు చూడనవసరంలేదా?"

"పెళ్లాడేది నేను కదా!"

"అంటే పూర్తి స్వేచ్ఛ వుందన్న మాట మీకు!"

"మీకు లేదా?"

"లేదని ఎందుకనుకుంటున్నారు. అడ్వర్‌టైజ్ చేయడంలో నా స్వతంత్రం తెలియలేదా?"

"మీ పెద్దలు ఎవరైనా వేశారనుకున్నాను"

"ఈ యింట్లో యిద్దరమే మనుషులం. పెద్దది మాబామ్మ నేనుచేసిన రబ్బరుస్టాంప్" ఆమెకి వినపడుతుందని ఇంగ్లంలో చెప్పింది.

శేఖర్ నవ్వాడు!

"నా ఫ్రెండు" అంటూ ఉమని పరిచయం చేసింది

ముగ్గురూ భోజనాల వేళదాకా కబుర్లు చెప్పుకున్నారు పెళ్లి కబుర్లు దొర్లకుండా శేఖర్, సుజాత జాగ్రత్తపడ్డారు.

బామ్మ భోజనాలకి పిలిచింది. ఆవిడకి యిందాకటి నుంచి మనవరాలి మొగుడు అనేసుకోవాలని వుంది. సుజాత వంటింట్లోకి రాగానే! ఏమే! నచ్చాడా?" వుండబట్టలేక అడిగేసింది.

"తొందరపడకూడదు బామ్మా. అన్నీ నీకు చెబుతాగా"

ముగ్గురి భోజనాలు అయినాయి.

"రాత్రి నిద్రలేదు. పడుకోండి. లేచాక మాట్లాడుకుందాం" అన్నది సుజాత

శేఖర్ రూంలోకి పోగానే ఉమ "చప్పున



## కలవాలా?

"మీ లాయర్ గారిని కలవాలా?" అడిగాడు పోలీసు లాకప్‌లోవున్న దొంగ, మంగయ్యతో.

"కలవాలి..." అన్నాడు మంగయ్య.

"తప్పక కలవచ్చు. ప్రక్క గదిలోనే వున్నారు" అన్నాడు పోలీసు

-దామెర్ల రమాప్రభ (నెల్లూరు)

(పోటీ 'దొంగ'లో సాధారణ ప్రచురణకు స్వీకరించిన జోకు)

ఒప్పేసుకో! మంచి సంబంధం... ఆడిటర్‌గా రెండువేలు సంపాదిస్తున్నాడు సంస్కారముంది. వంకబెట్టడానికి ఏమీ కనిపించడంలేదు" అనేసింది.

నిజానికి సుజాత యింకా ఏమి అనుకోలేదు. రెండో అభ్యర్థిని కూడ చూడాలి ఎటు లాభమో అప్పుడు నిశ్చయించుకోవాలి. అందుకే పట్టనట్లు నవ్వేసి వూరుకుంది,

అయిదింటికి శేఖర్ లేచాడు. ఎండవల్లబడింది. సుజాత డాబామీద వేసింది కుర్చీలు. శేఖర్ టీ త్రాగగానే "రండి పైకివెళదాం" అంది.

"మీ ఫ్రెండు ఏరి?"

"ఇంటిదగ్గర్నుంచి కబురు వచ్చింది"

శేఖర్ వక్కపొడి ప్యాకెట్‌చింపి సుజాతకి కాస్తయిచ్చి నోట్లో వేసుకున్నాడు మిగిలింది. "రాత్రి బయలుదేరుతున్నాను".

తలూపింది. "మరేంనిశ్చయించుకున్నారు?"

"నాకేం అభ్యంతరంలేదు. వుంటే మీకే వుండాలి"

"నాటోటల్."

"థాంక్యూ! ఓ విషయం స్పష్టంగా చెప్పా లనుకుంటున్నాను. సూటిగా వ్యవహరించడం నా పాలసీ!"

"అదే మంచిది చెప్పండి"

"శశిరేఖ నా చెల్లెలు. పెళ్ళికి రెడీగా వుంది. పాతిక వేలు బ్యాంకులో రెడీగావున్నాయి కట్నంగా. నాలాగ ఆదర్శవంతుడు ఎక్కడా దొరకడంలేదు. అలాగని ఆలస్యం చేయడం మంచిదికాదు. మా అమ్మగారుకూడ తొందరపడుతున్నారు. పైఖర్చులు ఎలాలేదన్నా ఓ యిరవై వేలదాకా అవుతాయి! మీరు తాత్కాలికంగా సర్దుబాటుచేస్తే బాగుంటుంది."

సుజాతకి "ప్పటిదాకా ఏర్పరచుకున్న మంచి అభిప్రాయం చెదిరిపోయింది. కట్నాన్ని పరోక్షంగా అడుగుతున్నాడన్నమాట

ఆమె మవునంచూసి "బలవంతంలేదు" అన్నాడు

"సారి! ఎలాంటి కట్నకానుకలు ఆశించకూడదని చెప్పాను మీరు కట్నాన్ని మరో మార్గంలో అడిగారు ఇటు ఆదర్శం. అటు అవసరం కవర్ అయ్యేలా ప్లాన్ చేశారు!" సుజాత మాటల్లో స్నేహం లోపించింది.

* * *

సుజాతకి మర్నాడు కాలేజీలో వుండగా ఫోన్ కాల్ వచ్చింది. కొత్త గొంతు విని "ఎవరండీ!" రెట్టించి అడిగింది

"రవీంద్ర. పెళ్లికొడుకు రవీంద" నవ్వాడు

సుజాతకి నవ్వొచ్చింది "నమస్కారం. ఎప్పుడొచ్చారు? ఎక్కడినుంచి మాట్లాడుతున్నారు"

"హోటల్‌నుంచి, నాగురించి నిరీక్షిస్తున్నారా?"

"నిన్న కూడ మరో వుత్తరం రాశాను"

"బెంగుళూరువెళ్ళాను. అందుకే ఆలస్యమైంది. మీరు హోటల్‌కి వచ్చినట్లయితే ఓ కప్పు జంటగా కాఫీత్రాగి... మీయింటికి వెళదాం. నాకు మీయిల్లు వెతికే సమస్య తప్పుతుంది"

"ఫైన్. రూం నెంబర్"

"222 ఎన్నింటికి వస్తారు"

"సెలవు పెట్టిరావా?"

"అంత ప్రమాదంలేదు. లీజర్‌గా రండి పట మట వెళుతున్నా ఓ గంటలో రిటర్న్ అవుతాను"

"అయితే అయిదింటికి వస్తాను"

"ఏమిటో మీకు శ్రమయిచ్చేస్తున్నా. వెరీసారీ సారీ...సారీ" సాగదీస్తూ ఫోన్ పెట్టేశాడు.

తమాషా మనిషిలా వున్నాడే అనుకుంది. క్లాసులో పాఠం చెబుతున్నా రవీంద్ర డైలాగ్స్ గుర్తువస్తూనేవున్నాయి

కాలేజి అవగానే ఆటోలో హోటల్‌కి వెళ్ళింది. రిసెప్షన్‌లో 222 గురించి అడిగింది.

"ఆ వ్యక్తిని నేనే! రండి మీకు శ్రమయివ్వకూడదని స్వాగతంగా నిలబడ్డాను"

నీలంరంగు పాంటుమీద తెల్లటి షర్ట్ టక్ చేశాడు. లైట్‌గా సెంటువాసన వేస్తోంది. సుజాత రూంలోకి దారితీసింది

"కూర్చోండి. ఏంతీసుకుంటారు?" ఫోన్‌ఎత్తి అడిగాడు

ఫలహారాలు పూర్తయ్యాయి బయలుదేరదామా అంటూ లేచాడు

ప్లిమత్ డ్రయివ్ చేస్తున్నాడు సుజాతకూడ ఎదరే కూర్చుంది. "మీకు డ్రయివింగు వచ్చా?" అడిగాడు.

"రాదు"

"నేనూ మొన్నే నేర్చుకున్నాను డ్రయివర్ గాడు ఏ సినిమాకో చెక్కేశాడు విజయవాడలో నడుపుతున్నా! దేవతలారా దీవించండి

"నాకు నవ్వడానికి ఓపిక చాలడంలేదు"

"ధన్యోస్మి. అందుకే యిక్కడ దిగమన్నాను"


కారు యింటిముందు ఆగింది. బొమ్మ స్టూలు వేసుకుని పూలు కోస్తోంది మనవరాల్ని. మరో వ్యక్తిని చూసి దిగింది.

"మా బొమ్మ" పరిచయం చేసింది.

"నమస్కారం బామ్మగారూ" పాదాభివందనం చేశాడు. అచ్చు మా బామ్మలాగే వున్నారుకొంచెం కలరే తేడా.

దండగ

-మల్లిక్



బామ్మ ఆ వినయానికి ముగ్ధురాలై లోపలికిరా నాయనా! అంటూ పిలిచింది.

రవీంద్ర కూనిరాగాలుతీస్తూ కూర్చున్నాడు డ్రాయింగ్ రూంలో. బామ్మకి వచ్చినవ్యక్తి ఎవరో చెప్పింది సుజాత

"మరా జిడ్డుముఖం ఏమిటి? స్నానంచేసి బట్టలు మార్చుకో. అవ్వ...యివేం పెళ్ళిచూపులే తల్లీ!" బామ్మ నోరునొక్కుకుంది

సుజాత కొన్ని మ్యాగజైన్లుయిచ్చి. చూస్తుండండి. స్నానంచేసి వస్తాను. అన్నది వెళుతూ.

కాస్సేపటికి రవీంద్ర బామ్మగారూ! అని కేక పెట్టాడు

"ఏం నాయనా!"

"ఓ స్ట్రాంగ్ టీ యివ్వండి పాటలు పాడిపాడి అలసిపోయాను

"టిఫెన్ చేస్తున్నా బాబూ!"

"ఏమిటో మొఖమాటం పెట్టేస్తున్నారు...సరే ముందర టీ యివ్వండి!"

టీ త్రాగుతూండగా సుజాత వచ్చింది.

"ఇంటర్వ్యూ ప్రారంభిద్దామా? మీరడుగుతారా? నేను అడగనా?...లేడీస్ ఫస్ట్ మీరే కానియ్యండి ప్రశ్నలవర్షం. నేనేమీ అడగను గిన్ని అంతా చూడక్కర్లేదు పుడికిందాలేదాని!

భోజనాలయ్యాక రవీంద్ర కారెక్కుతూ "కాయా! పండా?" అడిగాడు సుజాత డోర్ దగ్గర నించుంది.

"పండేలెండి"

"థాంక్యూ మిసెస్ రవీంద్రా..." కారు స్టార్టయింది.

ఆరాత్రి సుజాతకి కరువయింది ఒకవైపు శేఖర్ మరోవైపు రవీంద్ర శేఖర్ బొమ్మ చీగిపోయింది రవీంద్ర చలాకీ అయినవాడు. "కట్నకానుకలమాట తను ఎత్తితే... మీరే కట్నం. నేను అమ్ముడుపోయేరకాన్ని కాదు అన్నాడు. ఎంత ఆదర్శవంతుడు? తమాషాగా గడిచిపోతుంది అతడితో జీవితం! అసలు, అంతస్థువున్న వాడే తన డబ్బుకి కక్కుర్తిపడేరకం కాదు

ఉదయానే రవీంద్ర నచ్చాడని బామ్మకి చెప్పేసింది

"ఎంత చల్లటిమాట చెప్పావే? నా జన్మ తరించిందే పిల్లా ఇక ఈ ఘటం రాలిపోయినా ఫర్వాలేదు" బామ్మ సంబరపడిపోయి. చుట్టుపక్కలకి వార్త చెప్పేయడానికి బయలుదేరింది

శేఖర్‌కి సంబంధం కుదరనందుకు విచారం వ్యక్తంచేస్తూ ఉత్తరంకూడ రాసింది!

పెళ్ళికి ముహూర్తాలు పెట్టుకున్నారు

ఓ ఆదివారం మధ్యాన్నం సుజాత శుభలేఖ డిజైన్ కోసం పాత శుభలేఖలు పరిశీలిస్తోంది రవీంద్ర వచ్చాడు

ఫ్రిజ్‌లోని మంచినీళ్ళు యిచ్చి "యిదేనా రావడం!" అనడిగింది

"ఇదే మా పార్టనర్ వెధవ నెత్తిన చెయ్యి పెట్టబోయాడు. పొమ్మన్నాను. తన డబ్బు పడేయమన్నాడు. వాడ్ని వదిలించుకుంటే చాల లాభముంది వ్యాపారాన్ని తగ్గించేయడం నాకిష్టం లేదు. మనం ఎలాగూ జీవిత భాగస్వాములం అందులోనూ పార్టనర్‌గా వుందాం"


"వుందాము"

"వుందామంటే సరిపోదు అరలక్ష వాడి ముఖాన కొట్టాలి వెంటనే"

---

అక్కడ ఆగాడు

-ఎన్. రవిశంకర్






## విలువ

హేపీ బర్త్‌డే టూ యూ..." అంటూ ప్రియురాలు నీలూకి వజ్రాలహారం బహూకరించాడు దొంగ విజయ్.

"అబ్బా... ఎంత బావుంది! అయిదేళ్ళ శిక్ష విలువ చేస్తుంది..." అంది మెచ్చుకోలుగా నీలూ.

-దామెర్ల (నెల్లూరు)

(పోటీ (దొంగ)లో సాధారణ ప్రచురణకు స్వీకరించిన జోకు)

---

సుజాత ఆలోచనలోపడింది.

"ఇష్టంలేకపోతే మానేయి మరొకడ్ని జేరుస్తా మనం 'వూ' అంటే జేరడానికి చాలామంది వున్నారు కంపెనీ గుడ్‌విల్ అలాంటిది ముఖమాటం వద్దు"

ఇద్దరూ భోజనానికి కూర్చున్నారు సుజాత మనసు ద్వంద్వంలోవుంది ఎటూ నిర్ధారించుకోలేక పోతోంది.

భోజనమయినవెంటనే రవీంద్ర కారెక్కాడు. "నీకిష్టంలేదు ఒకే డ్రాప్‌ది మాటర్ మళ్ళా వారమేనా నీ పెళ్ళి"

"మీదీను ఒక్కనిముషం"

లోపలకెళ్ళి చెక్కు రాసి యిచ్చింది.

"థాంక్యూ పార్టనర్ ఇక కంపెనీ పూర్తిగా మనది. ఆ వెంగళాయిని గెంటిపడేస్తాను"

"నన్నూ అలాగే గెంటివేస్తారేమో"

"నోనో మనది మూడుముళ్ళబంధం"

కారు సాగిపోయింది

* * *

365 రోజులు గడిచాయి వాళ్ళ పెళ్ళి జరిగి. తొలిమోజులు తీరాయి. మానసికంగా ఎంతదాకా కలిసారో లేదోకాని, బాహ్యంగా వెరీ క్లోజ్. వ్యాపారమూ బాగా అభివృద్ధయింది. డబ్బు తెచ్చే అన్ని సుఖాలూ గౌరవాలు అందుబాటులో ఉన్నాయి. అమ్మడు అదృష్టవంతురాలు పువ్వులా చూసుకుంటాడు మొగుడు" అని మురిసిపోయి బామ్మ యాత్రాస్పెషల్ ఎక్కింది.

"దేవీ! నువ్వు నా జీవన తారవి. వెన్నెల వెలుగువి" లాంటి డైలాగులు వాడుతుంటాడు రవీంద్ర



## అనుకోలేదు

"నీ పడక గదిలోకి దొంగ వచ్చి దోచుకు పోతుంటే ఎలా వూరుకున్నావ్?" నెత్తీ నోరూ బాదుకుంది పార్వతమ్మ

"బెడ్ రూమ్‌లోకి డబ్బు కోసం వస్తాడనుకో లేదే" అంది ఆశ్చర్యంగా రమణి

-వి. హిమగిరినాథ్ (కాకినాడ)

(పోటి 'దొంగ'లో సాధారణ ప్రచురణకు స్వీకరించిన జోకు)

వ్యాపారం పెరిగాక ఫోన్‌లోనే మాట్లాడుకో వాల్సి వస్తోంది

ఆ రోజు... కాలేజీకి సమ్మె జరుగుతోంది సెలవులు యిచ్చేశారు. పోనవసరంలేదు రవీంద్ర బొంబాయివెళ్ళి నాలుగు రోజులయింది. పదకొండు గంటలకి మరోసారి కాఫీ త్రాగి వంట తర్వాత చెయ్యవచ్చని స్టోర్‌రూం సర్దుతోంది అందులో నానా చెత్తా ఉంది. ఓపికగా క్లీన్ చేస్తోంది

చిన్న డైరీ భర్తది. గత యేడాద్ది. చదవడం సంస్కారం కాకపోయినా చదవాలనిపించింది పేజీలు తిరగేసింది.

"కొంతమంది అమ్మాయిలు తియటి మాటలకి లొంగిపోతారు. కొందరు ఆదర్శాలకి లొంగుతారు సుజాత రెండో రకం. పార్ట్‌నర్‌ని గెంటాలని తెలివిగా కట్న డబ్బు ముందుగానే లాగేశాను!"

కొరడా దెబ్బ!

ఉద్యోగం మానేస్తానంది నెలకి 1500పోవు ట్రాన్స్‌ఫర్ చేయించాను. సోషల్ లైఫ్ వుంటుందన్నాను డబ్బు ముఖ్యం మిగతాది ఎలా వుంటేనేం?"

రెండో చెంపదెబ్బ!

"సుజాతంటే మోజు తీరిపోయింది. పెళ్ళాలతో రొమాన్సు ఏమిటి? అందులో థ్రిల్లింగ్ వుండదు"

మూడో చెంపదెబ్బ!

ఈ దెబ్బలు చాలనిపించి డైరీ విసిరేసింది. సామాను వదలేసి బెడ్ రూంలో మంచంమీద అడ్డంగా బోర్లాపడుకుంది

కలలు పగిలినవేళ కన్నీళ్ళు వచ్చాయి.

రాజకుమారుడులాంటి భర్తలోని రాక్షసుడు కనిపించాడు.

దగా! దగా!

భోజనానికి లేవలేదు రాత్రయినా తొమ్మిది న్నరకి రవీంద్ర వచ్చాడు

"స్టేషన్‌కి వస్తావనుకున్నాను ఈవెనింగ్ వాక్‌లా. రాలేకపోయావా?" అంటూ బట్టలు మార్చుకున్నాడు.

మంచంపై కూర్చుని "ఏమిటలా వున్నావ్?" అడిగాడు

"ఘోరంగా మారిపోయానా?" లోపలి అగ్ని పర్వతాలని అదిమి ఉంచింది.

"నీరసంగా ఉన్నావు ఆరోగ్యం బాగాలే నట్టుంది. డాక్టరును పిలుస్తానాగు" ఫోన్ఎత్తాడు

"మందులకి తగ్గేరోగం కాదు" ఫోన్ లాగేసింది.

"ఏమిటా పిచ్చిమాటలు. నీ కేదయినా అయితే నేను భరించలేను. బొంబేపోయినా అస్తమానూ గుర్తొచ్చావు"

చురుగ్గా అతడి కళ్ళల్లోకి చూసింది "ఎందుకి నటన! మోసం! క్లూ దొరికిపోయింది రవీందర్. ఓవర్ యాక్షన్‌వల్ల సుఖంలేదు! తెరచాటు నిజాలు ముందుకువస్తే, మిగిలేది వేదన. ఆవేదన!"

రవీంద్ర ఆమెకోసం తెచ్చిన చీరలు, కాస్మొటిక్సు, ఆల్బం చూపించాడు తెరచి. ఆమె ఉత్సాహం ప్రదర్శించలేదు

"నన్ను విసిగించవద్దు నిద్రవస్తోంది. భోజనము వండే ఓపిక లేదు కావలిస్తే హోటల్లో తినండి" ఖండితంగా చెప్పేసింది

"తిరుపతి టిక్కెట్టు రిజర్వు చేశావుట? మానేజర్ చెప్పాడు నేను కూడా వచ్చేవాడ్నికదా చెబితే!" ఓ రోజున లంచ్‌కి వచ్చినపుడు అడిగాడు.

సుజాత అన్నం కెలుకుతూ "బోర్‌గా వుంది. మీకు బిజినెస్‌తో తీరికలేకుండ పైగా పెళ్ళాంతో యాత్రలేమిటి?" సాగదీసింది

"అవేం మాటలు?"

"పెళ్ళాం పాత చింతకాయ పచ్చడి ప్రియురాళ్ళతో తిరిగితే మజాగా ఉంటుంది" ఉక్రోషం ఆగక అనేసింది

"నాకు నువ్వే ప్రియురాలివి."

"ఇదో పెద్ద అబద్ధం" కసిగా నవ్వింది.

* * *

ఉమకి పెళ్ళయింది. భర్తతో తిరుపతిలో వుంటున్నది సుజాత వస్తున్నట్లు ఆమెకి రాసింది. ఉమ భర్త స్టేషన్‌కి వచ్చారు రెండు రోజులు వుందామనుకున్న సుజాత యిరవై రోజులుండి పోయింది రవీంద్రకి తాత్కాలికంగానయినా దూరమవడం ఎంతో హాయిగా వుంది

తిరిగి సర్కారుకి ఎక్కింది.

వెళ్ళినరోజు రాత్రి ఉమని అడిగింది. 'ఎలా వుందే సంసారం తృప్తిగా వుందా?'

"ఆ"

"నిజమా?"

"ఏమే అలా అడుగుతావు"

"నీ భర్త బాగా చూస్తాడా"

"ఆయనకి నేనంటే ప్రాణం"

"అలాంటి దొంగ కబుర్లు నమ్మకు మనకి కనిపించే భర్త రూపం వేరు వాళ్ళ అసలైన చీకటి కోణం వేరు నీ భర్త డైరీ రాస్తాడా?"


"ఆ..."

"ఒక్కసారి చదువు నీకు తెలియని నిజాలు తెలుస్తాయి"

"మా మధ్య ఎలాంటి రహస్యాలు లేవు సుజీ!

ఎలా

-ఎన్. రవిశంకర్



ఆయనే ఓసారి చదవమని యిచ్చారు చదివేదాకా వూరుకోలేదు"

"నిన్ను కవర్ చెయ్యడానికి అలా చెప్పి వుంటాడు. మగవాళ్ళు మాయల మరాఠీలు. నమ్మడానికి లేదు మరో పాతిది చదువు"

"ఆయనమీద నాకు పూర్తి నమ్మకం వుంది సుజీ పాపం నేను అంటే వారికి చాల యిష్టం"

ఉమ నిజంచెబుతోందో, లేదో తెల్సుకోడానికే తన క్యాంపు యిరవై రోజులు పొడిగించింది!

ఉమ చెప్పింది నిజం! డబ్బులో మునిగి కిలకమైన దరిద్రంలోలేరు. సమస్యల్లో యిరుక్కున్నట్లూ కనిపించలేదు

ఓ సారి ఉమ కూరలు తరుగుతూ వేలు కోసింది. అది చూసి ఏదో హత్య జరిగినట్లు కెవ్వుమన్నాడు ఆమె భర్త. ఎంత హడావిడి చేశాడు! ఓ డాక్టర్ని తెచ్చి బ్యాండేజి వేయించాడు.

"నన్ను హాస్పటల్లో పడేసేలా వున్నారు"

"నీకేదయినా అయితే నేను భరించలేను. ఇది తగ్గేదాకా నువ్వు వంటచెయ్యడానికి వీల్లేదు ఆర్డర్"

"బాగుంది మా ప్రెండుంది"

"మంచి హోటల్ నుంచి భోజనం తెస్తా"

"నాకేం కాలేదు కాని, ముందర మీ అమ్మాయిని ఎత్తుకుని కాస్సేపు ఆడించండి. మరల మీ ఆఫీసు టైం అవుతుంది"

"ఏదైన సాయం చెప్పు చేస్తాను"

"మా సుజాత నవ్వుతుంది మొగుడ్ని లొంగదీసిందని"

"నాకేం సిగ్గులేదు నేను భార్యా విధేయుడ్ని"

నెల్లూరులో రైలు ఆగింది దాహంగా వుంది ఎక్కడా కూల్ డ్రింక్స్ కనిపించలేదు సుజాత దాహం తీవ్రంగా వుంది ఇంతలోనే రైలు బయలు దేరింది

వాళ్ళది కృత్రిమత్వం కాదు ఉమ తనతో చెప్పినవి అబద్ధాలూ కాదు తనే పరీక్ష చేసింది

ఆమె భర్త జీతం తెచ్చి 'ఉమా' అంటూ యిచ్చాడు ఉమ డ్రాయరుమీద పెట్టి లోపలికి వెళ్ళింది పాప ఏడుస్తోందని

సుజాత దాచేసింది

"పర్సు కనిపించడం లేదండీ!" అంది రాత్రి

"ఎక్కడో పెట్టి వుంటావు గాభరా పడక వెతుకు

"అంతటా వెతికాను కనిపించలేదు సాయంత్రం నుంచి చిల్లరవాళ్ళు చాలమంది వచ్చారు ఎవరో కాజేసి వుంటారు లేకపోతే ఎందుకు కనిపించదు?"

ఉమ ఏడుస్తూ కూర్చుంది

"పోతే పోయిందిలే మనకి ప్రాప్తం లేదు!"


డబ్బు మొత్తం పోగొట్టినపుడు ఏ భర్తకైనా చిరాకయినా పడకమానడు ఉమ భర్త అలాంటివాడు కాదు జంటిల్ మేన్! నెలజీతం పారేసిన పెళ్ళాన్ని ఒక్కమాట కూడా అనలేదు ఇంతకంటె మంచి సాక్ష్యం ఏం కావాలి?

ఉమ సుఖపడుతోంది నిజంగాసుఖపడుతోంది తనకంటె బాగా సుఖపడుతోంది!

తను ఎంతో పకడ్బందీగా ఎన్నో వడపోతలు

ఎ: గిరి

-మల్లిక్






## ఫిరాయింపుదారు

"నన్ను పార్టీ ఫిరాయింపుదారు అనడం అన్యాయం. ఎందుకంటే గత 35 సంవత్సరాలుగా నేను అధికారపార్టీలోనే ఉంటున్నాను." వాపోయాడు మంత్రి వినాయకరావు ఓ ఎన్నికల సభలో.

-జూపిటర్ (హైదరాబాద్)

పోసి పెళ్ళి చేసుకుంది. ఆదర్శానికి కట్టుబడింది! ఏం లాభం?

ఒక్కో సమయంలో ఆదర్శాలే మోసం చేస్తాయా?

ఇది సుఖపడే మార్గం అని రెడీమేడ్‌గా ఎక్కడా లేదు! సుఖం మనసునిబట్టి వుంటుంది. మనుగడనిబట్టి వుంటుంది

తను నమ్ముకున్న ఆదర్శానిది తప్పా? దాన్ని నటించిన భర్తది తప్పా!

తనకి అన్నీ వున్నాయి ఎన్నో మంచి పదార్థాలతో చేసిన వంటకంలో ఉప్పు ఎక్కువయింది దీన్ని కళ్ళు మూసుకుని మింగాలి! లేదా పడేయాలి మరో దారిలేదు!

కాపురంలోని అశాంతి పోవడానికి ఏది దారి? భర్తనుంచి మార్పు కోరాలా? తనే రాజీ పడాలా? లేక తగవులతో వీధి ఎక్కాలా?

పెళ్ళి వ్యవహారమైన, వ్యాపారమైన, వినోదమయినా. అది యిచ్చే ఫలితాలు ముందుగా తెలియవు!

జీవితం వన్‌వే ట్రాఫిక్! చేసిన తప్పులు దిద్దుకోడానికి కాలం వెనకనుంచి రాదు!

ఆలోచన, ఆదర్శానికి మించినది ఏదో వుంది. అదే అదృష్టం అది చేతిలోని మంచుగడ్డలాంటిది. తెలియకుండానే వదిలేస్తాం

ఇవాళ తెలివితో రేపులో పయనించడం కళ్ళు మూసుకుని రోడ్డుమీద నడవడం లాంటిది.

గమ్యం చేరొచ్చు.

చేరక పోవచ్చు

తిరుపతి పోయివచ్చినప్పటినుంచి సుజాత నీరసించిన మరింత ఎక్కువయింది భర్త పురుగులా కనబడుతున్నాడు

ఉమ భర్త తను తిరస్కరించిన శేఖర్ కావడ వల్ల. *